108ను జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-టెక్కలి: ఆంధ్రప్రదేశ్ లో నవజాతి శిశువుల కొరకు ప్రవేశపెట్టిన నియోనటల్ 108 పనితీరును పరిశీలించుటకు మంగళవారం శ్రీకాకుళం జిల్లా మేనేజర్ హరిప్రసాద్ టెక్కలిలో వున్న నియోనటల్ 108 ను ఆకస్మిక తనిఖీ చేశారు. వెహికల్ లో ఉన్న పరికరాలు, మందులు, మరియు రికార్డులను పరిశీలించారు. జిల్లా నలుమూలల్లో వున్న పేద ప్రజలకు 108 సేవలు సక్రమంగా అందాలని ఇయంటీ దేవాది శ్రీనివాస రావు, పైలట్ జె శశిభూషన్ లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ప్రజలందరూ ఈ నియోనటల్ 108 సేవలను ను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

కె.ఆర్.స్టేడియం పనులు తక్షణమే ప్రారంభించాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కోడి రామమూర్తి నిర్మాణం పనులు తక్షణమే ప్రారంభించి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కోడి రామమూర్తి మైదానం నిర్మాణం పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. వర్షం కారణంగా పనులు ఇంకా ప్రారంభించలేదని కాంట్రాక్టర్ కలెక్టర్ కు వివరించారు. పనులకు సంబంధించి ఏ ఏ మెటీరియల్ ఎక్కడ నుండి వస్తున్నదీ తెలియజేయాలని ఎఈఈని ఆదేశించారు. లేబర్ ఎక్కడ నుండి వస్తున్నది ఆయన అడుగగా ఒరిస్సా నుండి వస్తున్నట్లు చెప్పగా పని వారికి సంబంధించిన వారి ప్రయాణ వివరాలు సేకరించాలని ఎఈఈని ఆదేశించారు. పెద్ద వర్షం పడితే తప్పా పనులు ఆపకూడదన్నారు. ఈ భవనంలో ఏ ఏ పనులు జరుగుతాయని ఆయన అడుగగా సీలింగ్ ప్లాస్టింగ్, బ్రిక్ వర్క్ ఉందని, భవనంపై మరో ఫ్లోర్ వేస్తామని ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్ ఆయనకు వివరించారు. ఇసుక, ఇటుక, సిమెంట్ ఎంత అవసరమో తెలియజేయాలన్నారు. ప్లాస్టింగ్, బ్రిక్ వర్క్ ఎన్ని రోజులు పడుతుందని వరకు ఆయన అడగగా నెల రోజులు పడుతుందని ఎఈఈ చెప్పారు. ప్రతీ రోజు ఏ ఏ పని ఎంత జరుగుతుందో తెలియజేయాలని డీఈఈ గణపతిరావును ఆదేశించారు. ఇటుక ఎక్కడ నుండి వస్తుందని ఆయన అడుగగా చిలకపాలెం నుండి వస్తుందని తెలిపారు. పనులు త్వరితగతిన నాణ్యతతో ఉండాలని తెలిపారు. టాయిలెట్లు, ఎంట్రన్స్, తదితర ప్లాన్ అందజేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జూం కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాంతానికి అవసరమైన జిమ్ ఎక్యూప్ మెంట్ ఏర్పాటు చేయాలని డిఎస్డీఓను ఆదేశించారు. శ్రీకాకుళం - ఆమదాలవలస రోడ్డు నిర్మాణం పనులపై చర్చించారు. ఈ పరిశీలనలో ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, ఈఈ ఎస్. రవి నాయక్, డిఎస్డీఓ శ్రీధర్, ఆర్ అండ్ బి డిఈ గణపతిరావు, ఎఈఈ పిటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టెడు సమస్యలతో పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం పట్టించుకునేవాడే లేడు

విశాలాంధ్ర-జలుమూరు : ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం జరుగుతున్నా మహా పుణ్య క్షేత్రంలో పుట్టెడు సమస్యలు ఉన్నా పట్టించుకునే వాడు లేడని విమర్శలు వినిపిస్తు న్నాయి. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈగ్రామం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది ప్రభు త్వాలు మారుతున్న పాలకులు వస్తూ వెళ్తున్న ఇక్కడ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కనిపి స్తున్నాయి. మూడు దశాబ్దాల క్రితం శ్రీముఖ లింగం గ్రామానికి వెనుకబడిన వసతి గృహం మంజూరయింది. అనేక ప్రభు త్వాలు మారినా నేటికీ సొంత భవనంలేక అద్దె కొంపలో వసతి గృహం నడుస్తుంది. ఆరు దశాబ్దాల క్రితం ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆనాడు హెూమియో వైద్యశాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. జలుమూరు, హిరమండలం, ఎల్ఎన్పేట మండలాలు నుండి వందలాదిమంది వైద్య సేవలు అందుకునేందుకు ఇక్కడికి వచ్చేవారు. అంతటి పేరు ప్రఖ్యాతలు ఉన్న ఈ వైద్యశాలకు నేడు వైద్యాధికారి లేరు తలుపులు తీయడం లేదు. ఇక్కడ తాగునీటి సమస్య పరిష్కారంకోసం మూడు దశాబ్దాల క్రితం వాటర్ స్కీమ్ మంజూరు చేశారు. నేటికి దాని ద్వారా నీటి సరఫరా జరుగుతున్న ట్యాంక్ మాత్రం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవ డంతో ఏక్షణాన నేలమట్టమవుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇటువంటి పుణ్య క్షేత్రంలో ఇన్ని సమస్యలు ఉంటే పరిష్క రించేవాడు లేడా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు అధికారులు పరిశీలించి ప్రజలకు ఉపయోగపడే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆరోగ్య శాఖామంత్రి దృష్టికి కరోనా సేవకుల దుస్థితి

సమస్యలపై వినతి పత్రం అందించిన కిల్లి శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-పొందూరు : ప్రపంచ దేశాల్లో ఆనాటి కరోనా మహమ్మారి అనే రక్కశి కాటు వేసి జన ప్రాణాలతో చేలగాటమాడిన రోజుల్లో తెగించి ప్రజలకు సేవలందించిన కరోనా సేవకులకు, గత ప్రభుత్వద్రోహానికి ఛిద్రమైన జీవితాలతో దిక్కుతోచని కరోనా సేవకులకు మానవతా దృక్పథంతో ఉద్యోగ భృతి కల్పించి కొత్త సర్కార్ ఆదుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి బిజెపి రాష్ట్ర ఆర్టిఐ కో కన్వీనర్ కిల్లి శ్రీరామ్మూర్తి తీసుకెళ్లారు. కరోనా కాలంలో డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపిక చేసి ఆర్డర్ చేతికి ఇచ్చి అత్యవసర పరిస్థితుల్లో వాడుకుని కరివేపాకులా బయటకి విసిరేయడంతో కష్టాల్లో మిట్టాడుతున్నారు. జగన్ సర్కర్ మోసాలకు బలైన కరోనా సేవకులకు ఆదుకోవాలని ప్రాధేయపడ్డారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి విత్తనాలు నీటితో పోవడం కారణంగా సర్కారు రైతులకు ఉచిత విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. భారత ప్రధాని మోడీ ఎంతో మంచి ఉద్దేశంతో ప్రతి పేదవాడికి పని కల్పించాలన్న సంకల్పంతో ఉపాధి కూలీ పథకం ఏర్పాటు చేస్తే, అధికారులు కేంద్ర ప్రభుత్వ పాలన విధానాలకు తిలోదకాలు పలికి నెలలు తరబడిన బకాయి పడ్డా వేతనాలు ఇవ్వటం లేదంటూ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సర్కారు ఆసుపత్రిలో ఓపిలు పెరుగుతున్నా సిబ్బంది లేక ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ సోర్స్,కాంట్రాక్ట్ పద్ధతిలోనైనా సిబ్బంది శాతాన్ని పెంచాలని కోరుతూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

సాంకేతిక విద్యతోనే ఉపాధి

విశాలాంధ్ర-ఆమదాలవలస: సాంకేతిక విద్యతో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, సిద్ధార్థ ఐటిఐ కరస్పాండెంట్ మొదలవలస రమేష్ అన్నారు. ఐటిఐ లో విద్యార్థులు 2022-24 విద్యా సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఫెర్ వెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ట్రేడ్ లలో శిక్షణ పొందిన తరువాత ఉపాధి అవకాశాల కోసం నైపుణ్యత పెంపొందించు కోవాలన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వాటిని వినియోగించుకొని నైపుణ్యత గల శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు అంది పుచ్చు కోవాలన్నా రు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మంచి మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. విశిష్ట అతిథి కూన భానూజి రావు మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో టెక్నికల్ వర్కర్లు అవసరం ఎంతో ఉందన్నారు. తక్కువ కాలంలో శిక్షణ పొంది మెరుగైన ఉపాధి పొందేందుకు ఐటిఐలు దోహదపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ట్రైనర్స్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు ప్రభుత్వములకు దూరంగా ఉండి భవిష్యత్తును తీర్చిదిద్దుకొనే రంగంలో ముందడుగు వేయాలన్నారు. ముందుగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హర్ష, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణా అరికట్టాలి : ఎస్పీ మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రతి రోజు పోలీసు స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి గంజాయి, నాటు సారా, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టి, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి మంగళవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లాలో పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జనాభా, భౌగోళిక నైసర్గిక స్వరూపం, సరిహద్దు ప్రాంతాలు, జాతీయ రహదారి, సముద్ర తీర ప్రాంతం,శాంతి భద్రతల సమస్యలు,నేరాలు నమోదు, నేర ప్రవృత్తి,తీరు, సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మ్యాంగర్స్, స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజలకు నిష్పక్షపాతమైన పోలీసు సేవలను అందించాలని ఎస్పి పేర్కొన్నారు. ఫిర్యాదు దారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే సదురు ప్రదేశానికి చేరుకొని వాస్తవాలు పరిశీలించి, సమగ్రమైన విచారణ జరిపి ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని ఎస్పి పేర్కొన్నారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన ఎన్నికల కేసులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో అభియోగ పత్రాలు దాఖలు చేయాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ప్రతి రోజు నిర్వహిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా విజిబుల్ పోలీసింగ్ లో వాహనాలు తనిఖీలు నిర్వహించి గంజాయి అక్రమ రవాణా ను అరికట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీలు జి ప్రేమ్ కాజల్, వి ఉమా మహేశ్వర రావు, డిఎస్పీలు బాల చంద్ర రెడ్డి,శృతి, త్రినాథ్ రావు, నాగేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రావు, ఏఓ గోపి నాథ్, సీఐలు, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

100 పడకల హాస్పిటల్ మంజూరుకు ఎమ్మెల్యే ఎన్ఈఆర్ అభ్యర్థన

సానుకూలంగా స్పందించిన వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

విశాలాంధ్ర-రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం కొండములగాం 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల హాస్పిటల్గా మార్చేందుకు అవసరమయ్యే అనుమతులు మంజూరు చేయాలయిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యాకుమార్ యాదవ్నీ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు వినతిపత్రం అందజేశారు. మంగళవారం అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పేషిలో కలసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో శస్త్ర చికిత్సల కోసం జిల్లా కేంద్రాలకు రోగులు తరలి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ఈ సందర్భంగా వివరించారు. దీనిపై మంత్రి సత్యకుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సీహెచ్సీ మాజీ చైర్మన్ వెలిచేటి సురేష్ కుమార్, మాజీ ఎంపిటిసి గురాల రఘునాథ్, శివ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-పొందూరు: స్థానిక లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో,ప్రభుత్వ ఉన్నత పాఠశాల పొందూరులో మంగళవారం కంటి వైద్యపరీక్ష శిబిరం నిర్వహించారు. 420 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు, డాక్టర్ ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సహాయంతో నిర్వహించారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఏ.కళ్యాణి ప్రారంభించారు. లయన్స్ డా. వై. మల్లిబాబు, లైన్ వి.సూర్యనారాయణ, ఏ.ధర్మారావు, జీ వీ ఏల్ కుమారి, ఏ.ఆదినారాయణ, అనురాధ, హెడ్మాస్టర్ పి.వెంకటరావు, పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు. ఈ శిబిరంలో 420 మంది విద్యార్థులను పరీక్ష చేయగా 25 మందికి దృష్టి లోపాలున్నట్టు కనుగొన్నారు. వారందరికి లయన్స్ క్లబ్ ఉచితంగా కళ్లద్దాలు ఇస్తామన్నారు.

ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-నందిగాం: అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సైలాడ పంచాయతీ ఉప సర్పంచ్ పూడి మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ గున్న మన్మధరావు లు అన్నారు. నందిగాం మండలం సైలాడ పంచాయతీ గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎరువులు అందజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని సర్పంచ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అందరికీ మంచి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు బరోసా సిబ్బంది, పార్టీ నాయకులు అట్టాడ సుదర్శన్ రావు, డిక్కల వెంకట్రావు అట్టాడ రామారావు, శ్యామసుందర్రావు, అట్టాడ ఖగేశ్వరరావు, అట్టాడ రమణ, సల్లా యర్రన్న పాల్గొన్నారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సోంపేట : బారువ-సోంపేట రోడ్డు మార్గంలో ఇటీవల ద్విచక్ర వాహనం ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన తెలుకల వంశీ కుటుంబానికి వైద్యం కోసం బారువ పెద్ద అమ్మవారు కమిటీ ఆధ్వర్యంలో 26,200 రూపాయలు తల్లిదండ్రులు తెలుకల కిషోర్, లక్ష్మీలకు అందజేశారు.

మహిళలకు రక్షణ చట్టం అండగా నిలుస్తుంది

ఐసీడీఎస్ పీఓ విమలారాణి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మహిళలకు అండగా రక్షణచట్టం నిలుస్తుందని ఐసీడీఎస్ పీఓ విమలారాణి అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం నాడు ఎంపీడీవో జి. భాస్కరరావు ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులకు మహిళా రక్షణచట్టం 2013 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యతనివ్వాలని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతిమహిళా ఉద్యోగికి గౌరవమివ్వాలని వారి పై ఎటువంటి దుర్ఘటనలకు, లైంగికంగా వేదింపులకు పాల్పడిన వారికి ఈ రక్షణచట్టం 2013 వర్తిస్తుందని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రతి ఒక్కరూ గమనించి తదుపరి ప్రతి ఒక్కరికీ అవగాహన పరచాలన్నారు. అనంతరం అంగన్వాడీ మహిళా ఉద్యోగులకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీడీవో భాస్కరరావు మండల విద్యాశాఖధికారులు దేవేంద్రరావు, పద్మనాభం, ఏపీఎం లలిత, మండల పరిషత్త ఏవో తిరుపతి పట్నాయక్, వివిధశాఖల ఉద్యోగులు, సిబ్బంది తదితరులున్నారు.

కూటమి అరాచకాలపై పోరాటాలకు సిద్ధం...

విశాలాంధ్ర -వీరఘట్టంమండలం/పాతపట్నం: రాష్ట్రంలో చంద్రబాబునాయుడు రాక్షస పాలన కొనసాగుతుందని పాతపట్నం మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం పాతపట్నంలోని రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయం నుంచి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నెలరోజుల పాలనలో అభివృద్ధి, సంక్షేమము పక్కన పెట్టి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందని. గ్రామాల్లో రాజకీయ లబ్ధి కోసం అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇటువంటి హత్యా రాజకీయాలు చేయడం అప్రజాస్వామ్యం అన్నారు. నెల రోజుల్లో 36 మంది అమాయక ప్రజలను బలిగొన్నారని గుర్తు చేశారు. ఈ కూటమి ప్రభుత్వం రాక్షస పాలనను ఆపాలని, ఇటువంటి దుశ్చర్యలు ఆపడానికి వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధపడ్డారని అందులో భాగంగానే నేడు ఢిల్లీలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే శాంతి తెలియజేశారు. దీనికి ప్రజా మద్దతు అందించి విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు నిరాశ కలిగించిన బడ్జెట్

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట : పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీవ్ర నిరాశ కల్గించిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఎల్.బాబూరావు, ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి విమర్శించారు. మంగళవారం వారిరువురూ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ సిపిఎస్ విధానంలో మార్పులు తెస్తామని చెబుతూ పాత పెన్షన్ విధానంపై బడ్జెట్లో ప్రస్తావించకపోవటం అన్యాయమన్నారు. ఉద్యోగుల ఇన్కంటాక్స్ సంబంధించి పాత విధానం కన్నా కొత్త విధానంలో పన్ను ఎక్కువగా చెల్లించాల్సి రావటం ఇబ్బందికరంగా వుందని, విద్యా రంగానికి బడ్జెట్లో 6శాతం కేటాయించాల్సి వుండగా, ప్రస్తుత బడ్జెట్లో కేవలం 3.25శాతం నిధులు కేటాయించటం ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం లేదన్నట్లుగా వుందని అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో 4కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని గొప్పగా చెప్పిన ప్రభుత్వం గత పదేళ్ళ కాలంలో ఎన్ని ఉద్యోగాలు సృష్టించిందో ప్రస్తావన కూడా చేయలేదన్నారు. ద్రవ్యోల్బణం 4శాతం తగ్గిందని బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన ఆర్థిక మంత్రి దానికి అనుగుణంగా ధరలు తగ్గకపోవటం ఆశ్చర్యం కల్గిస్తుందని తెలిపారు. ఉద్యోగాల కల్పన, నైపుణ్యత, ఎంఎస్ఎమ్ఈ, మధ్య తరగతి రంగాలకు ప్రాధాన్యత కల్గిన బడ్జెట్ అని ప్రస్తావిస్తూ ఆరంగాలకు ఎటువంటి రాయితీలు, సదుపాయాలు ప్రకటించలేదన్నారు. ఇప్పటికైనా మధ్య తరగతి ఉద్యోగులకు ప్రయోజం చేకూర్చే విధంగా ప్రభుత్వం పాత పెన్షన్ పునరుద్ధరించే దానిపై ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, పాత పన్నులు విధానంలో రూ.7లక్షల వరకూ ఎలాంటి పన్నులు లేకుండా మినహాయింపు ఇచ్చే విధంగా పన్నులు స్లాబ్ విధానాన్ని సవరించాలని, రూ. 1లక్ష స్టాండర్డ్ డిడక్షన్గా మినహాయింపులు ఉండాలని కోరారు.

రాష్ట్రానికి కేంద్రం నిధులు కేటాయింపుపై దాసరి హర్షం

విశాలాంధ్ర-పలాస : పునర్విభజన తరువాత ఆంధ్రప్రదేశ్కు కేంద్రం ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇచ్చింది లేదని, వ్యూహాత్మకంగా ఎన్డీఏలో చేరడం,కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మార్కు రాజకీయం చూపించారని దీనివలన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రానికి వరాల జల్లు కురిపించిందని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దాసరి తాతారావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్ల ప్రత్యేక సాయమందిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంపై హర్ష వ్యక్తం చేశారు. అవసరాన్ని బట్టి ఆ నిధులు పెంచే ఆలోచన కూడా ఉందన్నారు. పోలవరంను త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా చర్యలు తీసుకుంటుందని, రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్రలోని వెనుకబడిన ఏడు జిల్లాలకు 500 కోట్లు చొప్పున 3,500 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ కింద ఇవ్వడానికి బడ్జెట్లో ప్రతిపాదించడం ఆనందదాయకమన్నారు. అలాగే వైజాగ్ చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు ఇలాంటి వరాల జల్లు కురవడానికి ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడు ముందు చూపు, రాజకీయ చతురత అనుభవము,సమర్థ నాయకత్వం కారణమని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు పరిష్కారం చూపాలి

రాష్ట్ర మంత్రి సవితను కోరిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్ళ సమస్యలపై దృష్టి సారించాలని సంబంధిత మంత్రి సవితను ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవితను గొండు శంకర్ మంగళవారం కలసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసారని, వెనుకబడిన తరగతుల వసతి గృహాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. చాలా వాసతిగృహాల్లో మౌళిక సదుపాయాలు, మరమ్మతులు చెప్పట్టాల్సివుందన్నారు. అదేవిధంగా సిబ్బంది కొరత వెంటాడుతోందని మంత్రికి వివరించారు. విద్యుత్ సమస్యలను అధిగామించేందుకు సోలార్ సిస్టం అందుబాటులోకి తేవాలని, సొంత భవనాలు లేని హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని కోరారు. వీటితో పాటు పాత మెనూ ఛార్జిలను పెంపుదల చేయాలని గొండు శంకర్ మంత్రి సవితను కోరారు. అయన అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

డిప్లమో పారామెడికల్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఏ.పి. స్టేట్ ఎలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ సెక్రటరీ వారు డిప్లమో పారామెడికల్ కోర్సుల కన్వీనర్ కోటా దరఖాస్తులకు స్వీకరణ ప్రారంభించినట్లు బొల్లినేని మెడి స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. హెచ్. నాగేశ్వరరావు తెలిపారు. ఆగష్టు 06 తేది వరకు ప్రవేశలకు అవకాశం కల్పించారన్నారు. ఈ కోర్సులకు ఇంటర్ ఏ గ్రూప్ పాసైన విద్యార్థులైన అర్హులేనని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రవేటు సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. తమ కళాశాలలో కన్వీనర్, మేనేజ్మెంట్ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తగు ధ్రువపత్రాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. ఇతర వివరాలకు 7995013422, 7680945357 సెల్ నెంబర్లను లేదా జెమ్స్ హాస్పిటల్ క్యాంపస్, రాగోలు, శ్రీకాకుళం నందు నేరుగా సంప్రదించాలని కోరారు.

పాలిటెక్నిక్ విద్యార్థులు క్షేత్ర పరిశీలన

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తొగరాం విద్యార్థులు తమ క్షేత్ర సందర్శన లో భాగంగా వంశధార ప్రాజెక్టును ఇరిగేషన్ అధికారుల సమక్షం లో నేరడి, హిర మండలం వద్ద సందర్శిం చడం జరిగింది. ఈ సందర్శన లో ప్రాజెక్టు వివరాలను ఇంజనీరింగ్ అధికారులు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వంశధార డి ఈ ఈ లు గాయత్రీ చంద్ర కుమార్, భవాని శంకర్ మరియు ఏ ఈ ఈ లు జగదీష్ బాబు, సాయి దీక్షిత్ లు పాల్గొన్నారు. వీరితో పాటుగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పొన్నాడ సీతారాము పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర -సంతబొమ్మాళి... సంతబొమ్మాళి గ్రామంలో రైతు బరోసా కేంద్రంలో మంగళవారం రైతులు కు ఎరువులు పంపిణీ చేసారు. కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ అద్యక్షులు చల్లా జగ్గారావు, మాజీ సర్పంచ్ లు కూశెట్టి కాంతారావు, మెండ అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కూచెట్టి భానుప్రకాష్, ముద్దపు లచ్చన్న, అల్లు రమేష్,వప్పు కృష్ణారావు, సోమేశ్వరరావు, రంగారావు, భాస్కరరావు, గణపతి, సింహాచలం ,రైతులు సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మెట్టూరు బిట్-2లో గ్రంధాలయం కోసం స్థలం కేటాయింపు

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం మెట్టూరు బిట్ 2 పంచాయితిలో స్థానిక యూత్ ఎంప్లాయ్ అసోసియేషన్ గ్రంథాలయ భవనం నిర్మాణం కోసం రెవెన్యూ శాఖ 8 సెంట్లు భూమిని కేటాయించంది ఇందుకు సంబందంచి పట్టా పత్రాన్ని ఇఓ ఆర్డి బీవీ ప్రసాద్రావు, యూత్ అసోసియేషన్ కు అందజేశారు. విఆర్వో వజ్జా బాలకృష్ణ విలేజ్ సర్వేయర్ రంజిత్ కుమార్, పంచాయితి కార్యదర్శ సూరయ్యలు ఈ స్థలాన్ని కొలతలు, వేసి యూత్ అసోసియేషన్కు అప్పగించారు తమ వినతి మేరకు ఎంఎల్ఏ మామిడి గోవిందరావుకు సహకరించిన వైస్ ఎంపీపీ లైతుగెడ్డ తులసి వరప్రసాద్ రావులకు యూత్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

కువైట్ బాధిత కుటుంబానికి ప్రభుత్వ తక్షణ సాయం

విశాలాంధ్ర-సోంపేట : ఇటీవల కువైట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఈ మండలం జింకిభద్ర గ్రామానికి చెందిన తామాడ లోకనాథం మృతి చెందిన విషయం విదితమే. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించడంతో ఆయన వెంటనే సిఎం సహాయ నిధి నుంచి పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ మేరకు నెల రోజులు తిరక్క ముందే తక్షణ సహాయంగా 5లక్షల రూపాయలు విడుదల చేయడంతో సంబంధిత చెక్కును ఎమ్మెల్యే అశోక్ సూచనల మేరకుమంగళవారం బాధిత కుటుంబానికి తహశీల్దార్ విజయ్కుమార్, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, పలువురు టీడీపీ నేతలు కలిసి అందజేశారు. కార్యక్రమంలో నిమ్మన వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి



విశాలాంధ్ర - కవిటి : నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా వున్న సమస్యలను పరిష్కరించా లని ఎంఎల్ఏ బెందాలం అశోక్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కోరారు. ఈమేరకు మంగళవారం సెక్రటేరియట్ బ్లాక్-1లో సీఎం చంద్రబాబునాయుడుని ఎమ్మెల్యే అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.

చిన్నారి చాందినికి ఆర్థిక సాయం



విశాలాంధ్ర-కవిటి: మండలంలోని పెద్ద బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన చిన్నారి మేనక చాందిని(2) కడుపులో కణితితో బాధపడుతూ వుంది. చికిత్స కోసం విశాఖపట్నం ఆసుపత్రిలో చేరారు. శస్త్ర చికిత్సకు లక్షా యాభై వేలు రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. చిన్నారి కుటుంబానికి ఆర్థిక స్తోమత అంతంత మాత్రం కావడంతో దాతల సహాయం కోసం ఎదురు చూశారు. విషయం తెలుసుకున్న సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ముందుకు వచ్చి చిన్నారి చాందిని కుటుంబ సభ్యులకు రూ.12 వేలు ఆర్థిక సాయం అందించారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 100వ సేవా ప్రోగ్రామ్కు గ్రామస్తులు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమలో సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సెబ్ సీఐ జైభీంకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీంకు రాష్ట్ర కమిషనర్ ఎం.రవిప్రకాష్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శ్రీకాకుళంలో మంగళవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ గంగాధరం చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందించారు. సోంపేట సెబ్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు కాంతారావు, రాజ్‌కుమార్‌లకు కమిషనర్ ప్రశంసాపత్రాలు అందించారు. గడచిన ఎన్నికల్లో నాటుసారా నియంత్రణ, అక్రమ మద్యం అరికట్టడం, మద్యం కేసులు నమోదు చేయడం వంటి విషయాల్లో సీఐ జైభీం నేతృత్వంలో అనేక చర్యలు చేపట్టడంతో ఈ సందర్భంగా అభినందించారు.

రవీంద్ర భారతిలో ఘనంగా 'ఇన్వెస్టిట్యూర్' వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం ఘనంగా ఇన్వెస్టిట్యూర్ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ధర్మాన వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏ.ఎస్.ఐ, అసిరి నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విధ్యార్థి నాయకులకు బాడ్జీలను అందచేశారు. ఈ సందర్భంగా అసిరినాయుడు మాట్లాడుతూ నాయకత్వం ప్రాముఖ్యతను, నాయకత్వ లక్షణాలను, విశిష్టతను విధ్యార్థులకు తెలియచేశారు. అనంతరం రవీంద్ర భారతి విద్యాసంస్థల ఛైర్మన్, యం.ఎస్.మణి విధ్యార్థి నాయకులకు చిత్తశుద్ధి, అంకితభావం, శ్రేష్ఠత, నిబద్ధతతో పాటు ఉత్తమ లక్షణాలు కల్గివుండాలని తెలిచేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నార్త్ ఆంధ్ర జోనల్ ఇంఛార్జ్, ఎన్.వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన విధ్యార్థి నాయకులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విధ్యార్థుల్లో క్రమశిక్షణను, నైతిక విలువలను, భాధ్యతను పెంపొందింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్, వి.నాగరాజు, డి.ఐ. రమేష్, విధ్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన లైన్స్ క్లబ్ సెంట్రల్ ప్రతినిధులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పండ్కర్ ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులు. ఇందులో భాగంగా రానున్న రోజులలో చేయబోయే కార్యక్రమాలను అధ్యక్షులు డా.బొడ్డేపల్లి.సురేష్ కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించి, ఉచిత ప్రజా ఆరోగ్య సెంటర్ ను, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రారంభించిడం శుభదాయకమని, లయన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రతినిత్యం చేస్తున్న సేవలను పలు పత్రికలలో గమనిస్తున్నామని తెలిపారు. అన్నదానం, రక్తదానం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించటం, వీల్ చైర్స్ అందించటం, రోగుల కొరకు ఉచిత అంబులెన్సు సేవలు, స్వచ్ఛంద సంస్థలకు ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ లును అందించటం హర్షణీయమని తెలిపారు. భవిష్యత్ కార్యాచరణంలో మా నుండి కూడా మీకు సహకారం అందిస్తామని తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పొన్నాడ రవి కుమార్, మెంటార్ నటుకుల మోహన్, డాక్టర్ బి. దేవ భూషణం, సెక్రెటరీ డా. పైడి సింధుర, సహకారంతో సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు టెక్కం. రామ్ గోపాల్, ఉర్లం. శివతేజ, పొడుగు.చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఆర్ యువసేన సభ్యులు శ్రమదానం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టండి వార్త కదనానికి స్పందించి ముక్తాపురం గ్రామములో ఉన్న ఎంజీఆర్ యువసేన సభ్యులు మంగళవారం నాడు పాఠశాల ఆవరణలో నీటితోనున్న ఉన్న రహదారిని శ్రమదానం చేసి శుభ్రపరిచారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మెళియాపుట్టి మండలంలో గల ముక్తాపురం ప్రాథమిక పాఠశాల ప్రాంతంలోనున్న రహదారిలో వర్షపు నీటి నిల్వతో ఉంటుండడంతో ఈ రహదారిలో పాఠశాల, బడి, గుడి, పంచాయతీ కార్యాలయం, అంగన్వాడి భవనం తదితర వాటికి వెళ్లవలసి వస్తుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్య స్థానికంగా గ్రామంలో ఉన్న యువత స్పందించి నీటితో ఉన్న రహదారిని శుభ్రపరిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయగలిగారు. దీనిపై గ్రామానికి చెందిన ఎంజీఆర్ యువసేన సభ్యులు ధర్మాన రమేష్ మాట్లాడుతూ గత కొన్నేళ్లగా ఈ సమస్య ఇలా కొనసాగుతుందని తెలియజేస్తూనే గతంలో ఇదే సమస్య గురించి ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. భవిష్యత్ కాలంలో ఏటువంటి సమస్య లేకుండా ఉండేందుకు స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు వారి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి విన్నవించనున్నట్లు తెలిపారు.

ఐటిఐలను పరిశ్రమలకు అనుసంధానం..కొత్త కోర్సుల ప్రతిపాదన

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సాంకేతిక విద్య ఎంతో అవసరమని రెండవ రోజు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కొచ్చిన్ అవర్ లో ఎమ్మెల్యేలు మాట్లాడారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తన కుకేటాయించిన సమయంలో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి ఐటిఐ ఆమదాలవలస కు మంజూరు అయిందని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఐటిఐ పాలిటెక్నిక్ విద్యను మెరుగుపరిచి వాటిని పరిశ్రమలకు అనుసంధానం చేస్తామని విద్యా శాఖ మంత్రి లోకేష్ పేర్కొన్నారు. పరిశ్రమలకు కావలసిన సాంకేతికతను అయితే ద్వారా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే ఇంజనీరింగ్ విద్యలో కనీసం 55శాతం ప్రవేశాలు జరగటం లేదని వివరణ ఇచ్చారు. ఐటిఐ లలో 80 శాతం, పాలిటెక్నిక్ లో 75శాతం వరకు ప్రవేశాలు 2014- 19 సమయంలో జరిగేవని వైసిపి ప్రభుత్వం హయాంలో పూర్తిగా విద్యార్థుల ప్రవేశాలను పట్టించు కోలేదని తెలిపారు. కేజీ టు పీజీ విద్యా వ్యవస్థను మెరుగు పరిచేం దుకు ప్రణాళిక అబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. అలాగే 83 ప్రభుత్వ ఐటిఐలు రాష్ట్రంలో ఉన్నాయని 464 ప్రైవేట్ వీటన్నింటినీ సమీక్షించి కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు కొచ్చిన్ అవర్ లో ఎమ్మెల్యే కూన రవికుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు ద్వారా నిరుద్యోగ నిర్మూలన తోపాటు ఎక్కువ మంది యువతకు ఉపాధి అవకా శాలు కలుగుతాయన్నారు. అందులో భాగంగానే పరిశ్రమలకు అనువైన విద్యను ఐటిఐ కేంద్రా ల్లో శిక్షణ ద్వారా, నైపుణ్యాభివృ ద్ధి సంస్థల ద్వారా శిక్షణ అందించడం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో (ఎన్ ఎ సి) నేషనల్ ఎకడమిక్ కన్స్ట్రక్షన్ సంస్థలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయుల నియామకంతో పాటు వ్యవస్థల ను మెరుగుపరిచి నైపుణ్యం గల విద్యా వ్యవస్థను తయారుచేస్తామన్నారు.

సేవాతత్పరతకు చిరునామా ఉమాశంకర్ మాస్టారు

విశాలాంధ్ర - పొందూరు : పూర్వ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సామాజిక సేవా కార్యకర్త వి.వి.వి.ఉమా శంకర్ (సంతవురిటి) సేవా తత్పరతకు చిరునా మాయని జిల్లా సత్యసాయి సేవా సంస్థల సి.వో.డి ఇన్చార్జి పెన్నం తరిణయ్య శెట్టి కితాబ్ నిచ్చారు. వ్యాసపూర్ణిమ సందర్భంగా ఆదివారం రాత్రి స్థానిక సత్యసాయి మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆదర్శ హెచ్.ఎం ఉమాశంకర్ ను ఆయనతో పాటు సేవా సమితి ఘనంగా సత్కరించింది. సన్మాన పత్రాలను కుప్పిలి రవికుమార్, పాలవలస నీరజా దివాకర్ చదివారు.గుడ్ల సాయి రాజు మాట్లాడుతూ సన్మానితుడు ఉమాశంకర్ ను ఈ ప్రాంతీయులు 108 వాహనంగా పిలుస్తారని, దీన్ని బట్టి ఆయన వ్యక్తిత్వం ఏమిటో తేటతెల్లం అవుతోందని కితాబు నిచ్చారు. వివిధ సంఘాల పక్షాన వాండ్రంగి భాస్కరరావు, వి.నిరంజన్, యు.వి.రమణ, యస్.వసంతరావు తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి సేవా సమితి ప్రతినిధులు ఎం.విజయకుమార్, గుడ్ల సాయి రాజు, మందా సాయి ప్రశాంత్, కుప్పిలి బాబా ఆధ్వర్యం వహించారు. తొలుత బాల వికాస్ విద్యార్థులు సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి వీక్షకుల ప్రశంసలను పొందారు. ఈ బాల కళాకారిణులకు సేవా సమితి బహుమతులను అందజేసింది.

గ్రామంలో ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించేలా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - కవిటి : గ్రామంలో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాలని సిఆర్పి ఆనంద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామ పంచాయతీలో ఓడిఎఫ్ గ్రామసభలు నిర్వహించారు. చెత్త సంపద నిర్వహణ గ్రామాలలో పక్కాగా నిర్వహించాలని తెలిపారు. గ్రామలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, పిటిపిఆర్డి శివాజీ పాణిగ్రాహి, పంచాయతీ కార్యదర్శి చిన్నారి, మండల కోఆర్డినేటర్ జీవన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిక్ష సప్తాహ్ రెండవ రోజు విజయవంతం

విశాలాంధ్ర - జలుమూరు : శిక్షా సప్తాహ్ కార్యక్రమం రెండవ రోజు అనేక పాఠశాలల్లో జరిగిన ఎఫ్ ఎల్ ఎన్ డే సందర్భంగా అనేక పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు తన అనుభవంతో రెండు రకాలైన విద్యా కార్యక్రమాన్ని ప్రదర్శించారు. మండలంలో ప్రజలంబ, బుడితి, అలుదు గ్రామాల్లో ఉపాధ్యాయులు తమ విద్యార్థులచే పునాది అభ్యసనాన్ని మెరుగుపరచగలం అనే లక్ష్యంతో అందరూ బాగా రాయడం చదవడం సంఖ్యల పట్ల ఇతర వస్త్ర సామాగ్రి గుర్తింపు పట్ల మంచి అవగాహన కలిగించేలా ఉపాధ్యాయులు కృషి చేశారు.

పదిలో ఉత్తమ విజేతలకు ఘనంగా పౌర సన్మానం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రతిభకు పేదరికం, గ్రామీణ ప్రాంత నేపథ్యం అడ్డు కావని మండల విద్యాశాఖాధికారులు జలుమూరు చిన్నవాడు, డి.అర్జునరావు అన్నారు. గత పదవ తరగతి ఫలితాలలో మండల ప్రధమ స్థానం సాధించిన జవ్వాది జాహ్నవి, అత్యుత్తమ మార్కులతో పాటు ఐఐఐటి సీట్లు సాధించిన చెక్క సంధ్య, పందిరి ఓంకార్, పాలిన హారిక లను మూలపేటకి చెందిన ఉపాధ్యాయుడు ఎమ్. ప్రఫుల్ కుమార్, మన బడి అసోసియేషన్, బోరుభద్ర ప్రజలు జ్ఞాపిక, మెడల్, నగదు బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ, అత్యుత్తమ మార్కులతో పాటు ప్రతిష్టాత్మక ఐఐఐటి సీట్లు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేశారని విద్యార్థులను ప్రశంసించారు. ఉపాధ్యాయుడు ఎమ్. ప్రఫుల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఏటా మండల ప్రధమ స్థానం పొందిన విద్యార్థికి సన్మానం చేయడం ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి నింపడం తన ఆశయమన్నారు.గ్రామ పెద్దలు బి.లక్షుమయ్య, చింతాడ చిన్నారావు, అప్పిని వెంకటేష్, చింతాడ దిలీప్, ఆరంగి రామారావు, ఎమ్. రమణ మూర్తి, శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యా పరంగా, మౌలిక వసతుల పరంగా అభివృద్ధి పథంలో ఉండడం ఆనందకరమని అన్నారు. పాఠశాలకు కావాల్సిన ఆడిటోరియం, అదనపు భవనాలు, త్రాగు నీరు సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. మన బడి అసోసియేషన్ నాయకులు సూరిబాబు, శివారెడ్డి,జగదీష్ మాట్లాడుతూ, విజేతలకు మా సంస్థ తరఫున సన్మానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ ను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎమ్. ఆనందరావు, ఎమ్. నర్సింహా మూర్తి, జి.వాసుదేవరావు, పట్నాన శ్రీకాంత్, పొట్నూరు కిరణ్ కుమార్, జి.గోవింద రావు, గోపి వివిధ సంఘాల నాయకులు బాడాన రాజు, రామా రావు, రెడ్డి సూరిబాబు, పాపారావు,లక్ష్మణ రావు, శంకర్, ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.త్రినాథరావు, ఉమాదేవి, రమణమ్మ, విజయలక్ష్మి, నాగమణి, తవిటిరెడ్డి, జగదాంబ, రజిని, శ్రీనివాసరావు, తిరుపతి రావు, శంకర రావు, కమల కుమారి, గోపాల రెడ్డి, సుశీలా దేవి, కృష్ణ, సాయి శివాని, త్రివేణి పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న జెసి నవీన్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఘనంగా సత్కరించిన జిల్లా యంత్రాంగం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జాయింట్ కలెక్టర్ గా మల్లారపు నవీన్ శ్రీకాకుళం జిల్లాపై చెరగని ముద్ర వేశారని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కొనియాడారు. బదిలీపై వెళుతున్న జాయింట్ కలెక్టర్ కు మంగళవారం సాయంత్రం జిల్లా అధి కారులు, రెవిన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అతి ముఖ్యమైన మూలపేట పోర్టు భూసేకరణ, రీసర్వే, ధాన్యం సేకరణలో ఆయన మంచి పనితీరు కనబరిచారని తెలిపారు. అన్నిటికంటే ముఖ్యమైన ఎన్నికల నిర్వహణలో ఒక గొప్ప ప్రతిభావంతుడైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. మంచి ప్రణాళికతో, సరైన తీరులో మెరుగైన సామర్థ్యం కలిగిన అధికారిగా, వ్యక్తిగా ఉండి మంచి సూచనలు, సలహాలు ఇచ్చేవారని జాయింట్ కలెక్టర్ సేవలను కొనియాడారు. ఏపీ సిఆర్డిఏ కు ఆయన సేవలు ఎంతగానో దోహద పడతాయని చెప్పారు. బదిలీపై వెళ్తున్న జేసి ఎం నవీన్ మాట్లాడుతూ తన విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆత్మీయ సత్కారం మరువలేనిదని అన్నారు. మూలపేట పోర్టు భూ సేకరణ, తక్కువ వ్యవధిలోనే పోర్టు పనులు ప్రారంభించడం, రీ సర్వే, ఎన్నికల నిర్వహణ, ముఖ్యంగా ధాన్యం సేకరణ, రైతులకు సకాలంలో చెల్లింపులు తనకెంతగానో తృప్తినిచ్చాయని ఈ సందర్భంగా చెప్పారు. తాను ఎక్కడ పని చేసినా శ్రీకాకుళం జిల్లా ఎప్పుడూ ప్రత్యేకమేనని అన్నారు. కోవిడ్ సమయంలో శ్రీకాకుళం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పనిచేయడం గొప్ప అనుభూతిని మిగిల్చిందని, మంచి బృందంతో పనిచేసిన అదృష్టం తనకు కలిగిందని అన్నారు. జాయింట్ కలెక్టర్ నవీన్ యువ నాయకత్వంలో కలిసి పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పలువురు జిల్లా అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఐసిడిఎస్ పీడి శాంతి శ్రీ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే. శ్రీధర్. ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణ మూర్తి, జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకట రామన్, పలాస ఆర్డిఓ భరత్ నాయక్ తదితరులు మాట్లాడారు. సూడా ప్రత్యేక అధి కారిగా, ఆమదాలవలస ఆర్వోగా వేరువేరు ప్రత్యేక పరిస్థితుల్లో ఆయన పనితీరును గురించి ప్రస్తా వించారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం విజయవంతం కావడంలో జెసి నవీన్ ది ప్రత్యేక పాత్రని కొనియాడారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు మాట్లా డుతూ విధానపరమైన నిర్ణయాలను ధైర్యంగా తీసుకోవడంలో జేసీగా ఎప్పుడూ ముందుండే వారిని చెప్పారు. వేగంగా పని పూర్తి చేయ డంలో విశిష్ట శైలికలిగిన వ్యక్తిగా కొని యాడారు. అనంతరం జేసిని అధికా రులంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో సబ్ కలెక్టర్ నూరుల్ అహ్మద్, ఆర్డిఓ సిహెచ్.రంగయ్య, సీపీఓ ప్రసన్నలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ గెద్దమ్మ, శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డి ఎం హెచ్ ఓ బి మీనాక్షి, జిల్లా ఉపాధి కల్పనాధికారి సుధ, పశుసంవర్థక శాఖ జెడి జయరాజ్, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమర్ పాల్గొన్నారు

విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కుసుంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ కిట్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, యూనిఫామ్, షూస్ స్థానిక సర్పంచ్ ఊర్మిళా బిసాయి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల సమస్యలను గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులకు ఉపాధ్యాయ సిబ్బంది వివరించారు. పిల్లలకు ఆట స్థలం పరిశుభ్రం, స్కూల్ బిల్డింగ్ కి కిటికీలు, విద్యార్థులకు ఆడించడానికి వ్యాయమ ఉపాధ్యాయులను నియమించమని కోరారు. ఈ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టిలో పెట్టి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి కర్రీ సత్య నారాయణ, టీడీపీ, జనసేన కూటమి నాయకులు గ్రామ పెద్దలు మాజీ. ఎంపీటీసీ సభ్యులు గున్నయ్య, సురేష్ కుమార్, చలపతి, బాబూరావు, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలను అరికడదాం

ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ఎన్.కృష్ణ మూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : విద్యుత్తు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ.. ప్రమాదాలను నివారిద్దామని విద్యుత్ వినియోగదారులకు ఏపీఈపీడీసీఎల్ సూపరెంటెండింగ్ ఇంజనీర్ ఎన్ కృష్ణ మూర్తి పిలుపునిచ్చారు. భారీ వర్షాలు, గాలులు ఉన్నపుడు ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తుఫాన్ సమయంలో మీ ఇంటి గృహోపకరణాల స్విచ్ లను ఆఫ్ మోడ్లో ఉంచాలని, ఇంటి లోపల కరెంటు స్విచ్ బోర్డులో స్విచ్ లను తడి చేతులతో ఆన్, ఆఫ్ చేయరాదన్నారు. చిన్న పిల్లలను కరెంటు వస్తువులను తాకనీయరాదని, ఇంటి సర్వీసు వైరు తెగినా, జాయింట్స్ కట్ అయినా.. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాకకూడదన్నారు. వర్షం పడుతున్నపుడు విద్యుత్ స్తంబాలు, స్టే వైర్లను ముట్టుకొనరాదని, ఇంటి పరిసరాలలో చెట్లు, కరెంటు పోల్స్ పడినా, వాలినా, కరెంటు వైర్లు తెగినా వెంటనే విద్యుత్ కార్యాలయం లేదా కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. గాలి వాన సమయంలో కరెంటు లైన్ క్రింద నిలబడటం కానీ, కూర్చోవడం కానీ చేయరాదని, ఏ ప్రదేశములోనైనా విద్యుత్ ప్రసారం జరిగే తీగలు (కండక్టర్) తెగి పడి వుంటే దానిని విద్యుత్ ప్రసారం ఉన్నదిగా పరిగణించి, సరియైన రక్షణ కల్పించే వరకు వాటిని నేరుగా తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి తెలియచేయాలన్నారు. ఇళ్లలోని స్విచ్ బోర్డులను పిల్లలకు అందనంత ఎత్తులో అమర్చుకోవాలని, ప్రతి ఇంటి విద్యుత్ సర్వీస్ కు, ఇంట్లో ఉపయోగించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్త్ పైప్ ద్వారా ఎర్తింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల్ని అరికట్టవచ్చన్నారు. ఇళ్ల డాబాలపైన దుస్తులు ఆరవేసేటప్పుడు, ఇళ్ల నిర్మాణ ప్రాంతాల్లో ఇళ్లపైన/సమీపాన విద్యుత్ సరఫరా ఉంటే నిబంధనల ప్రకారం తగినంత దూరం పాటించాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబరు 1912 కు తెలియజేయాలన్నారు.

లంపిస్కిన్ వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - టెక్కలి : మండలం కాంట్రాగడ గ్రామంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా లంస్కిన్ వ్యాధి టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి డాక్టర్ జి.రఘునాథ్ మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా 45 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. జూలై 20 నుంచి ఆగస్టు 18 వ తేదీ వరకు నాలుగు నెలలు నిండిన పశువులకు ఈ వ్యాక్సిన్లు వేస్తున్నట్లు తెలియజేశారు. వ్యాధి వైరస్ వ్యాప్తి నివారణకు ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సిన్లు వేస్తున్నట్లు తెలియజేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో కంచిలి, కవిటి, మందస, ఎచ్చెర్ల, తదితరులు మండలాల్లో ఇతర మండలాల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైనట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం వెల్లడించారు. జిల్లాలో నాగావళి, వంశధార నదులు ఉన్న నేపథ్యంలో ఎగువ ప్రాంతాల నుండి వచ్చే నీరు ఐదు వేలు క్యూసెక్కుల వరకు వచ్చినట్లు ఆయన వివరించారు. నదుల వలన ఎక్కడా ఎలాంటి నష్టం వాటిల్లలేదని తెలిపారు. కాలువల వద్ద లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి పంటపొలాలు సుమారు 150 ఎకరాల వరకు ముంపుకు గురైందని సమాచారం వచ్చిందని, దీనికి సంబంధించి ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఒక 6 వరకు గృహాలు డేమేజ్ అయ్యాయని, కొన్ని రోడ్లు పాడైనాయని, ఎలక్ట్రికల్ 5 లక్షల రూపాయలు వరకు ఫోల్స్ కు ఖర్చు అవుతుందని చెప్పారు. జిల్లా యంత్రాంగం అంతా పగడ్బందీగా ఉండడం వలన, ఆయా కేంద్రాల్లో యంత్రాంగం ఉండి ప్రజలను అప్రమత్తం చేయడం వలన ఎలాంటి మానవ, పశువులను నష్టపోలేదని, సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులను నష్టపోలేదన్నారు. మత్స్యకారులకు సముద్రంలో చేపల వేటకు వెల్లరాదని సూచించినట్లు చెప్పారు.

- వర్షాల సమయంలో అందరూ శుభ్రతపై దృష్టి సారించాలి... ప్రతీ మంగళవారం, శుక్రవారంలలో ఏంటీ లార్వా కార్యక్రమాలు చేయడం జరుగుతోందన్నారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, జిజిహెచ్, ఆసుపత్రుల్లో పూర్తిగా శుభ్రపరచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతీ శుక్రవారం ప్రతీ ఇంటినీ శుభ్రపరచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి సచివాలయ సిబ్బంది, మలేరియా సిబ్బంది ఇంటింటికి వెళ్ళి మలేరియా, డెంగ్యూ వంటి వాటిపై తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రజలంతా మున్సిపల్, మలేరియా సిబ్బందికి సహకరించి డెంగ్యూ, మలేరియా రాకుండా నివారించేందుకు సహకరించాలని ఆయన కోరారు. భారీవర్షాలు తగ్గినప్పటికి వర్షాలు కొనసాగుతున్నందు వలన ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అందరూ నీరు వేడి త్రాగాలని ఆయన కోరారు.

స్త్రీలను వేధింపులకు గురి చేయొద్దు...

విశాలాంధ్ర - హిరమండలం : మహిళలలు పట్ల ఏవిధమైన వేధింపు లకు గురి చేయవద్దని స్త్రీలకు ఎన్నో రకాల చట్టాలు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం లో పొందు పరిచిందని ఎంపీడీఓ కార్యాలయ ఏవో యు రమేష్, న్యాయవాది ఎన్ ఆనందరావులు పేర్కొన్నారు. మంగళవారం హిరమండలం ఎంపీడీఓ కార్యాలయ సమావేశమందిరం లో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకురాలు, మహిళతో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ల మాట్లాడుతూ మహిళలు పట్ల కొంతమంది పురుషులు అసభ్యం గా ప్రవర్తి స్తూ వేధింపు లకు గురి చేస్తున్నారని, పర స్త్రీ లో అమ్మ ను చెల్లిని, అక్కను చూసుకోవాలని తెలిపారు. ఆడపిల్లలు పై పురిటిలో ఉన్నప్పుటి నుంచే వారిపై దాడులు జరుగు తున్నాయని రాబోయే కాలంలో ఆడపిల్లలు సంఖ్య తగ్గు ముఖం పడుతుందని అన్నారు. మహిళలు ఎక్కడ ఉన్నా ఎక్కడ పని చేస్తున్నా లైంగిక వేధింపులకు గురవుతున్నారని లాయర్ ఆనంద్ రావు అన్నారు. ఇప్పటి కైనా మహిళలు పట్ల లైంగిక వేధింపులు ఆపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వి.విమల కుమారి, సూపర్ వైజర్‌లు వై.ఈశ్వరి, కె సుధావాణి, ఏ.సరస్వతి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఆధార్ లింకేజ్ అవసరం

విశాలాంధ్ర - జలుమూరు : ప్రతి ఒక్క సభ్యునికి ఆధార్ లింకేజ్ అవసరమని జలుమూరు మండల ఇన్చార్జ్ ఎంపీడీవో పి.ఉమామహేశ్వరరావు అన్నారు. కరవంజ గ్రామంలో మంగళవారం ఆధార్ లింక్ జరుగుతున్న కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఇక్కడ నమోదు కార్యక్రమం పై అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు. ఈనెల 27 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జివి రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర - పలాస : సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని,జ్వరాలు, డయోరియా కేసులకు సంబంధించి పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు లు ఏర్పాటు చేయాలని జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జివి రాజ్యలక్ష్మి పలాస ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పాపినాయుడును ఆదేశించారు. ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైన' అంతా నా ఇష్టం- అడిగే వారెవరు' శీర్షికన ప్రచురితమైన కథనంపై విచారణ జరిపేందుకు మంగళవారం పలాస ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని వార్డులను తనిఖీ చేశారు. వార్డులు పరిశుభ్రంగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో పారిశుధ్యం లోపించినట్టు తాను గుర్తించానని, వైద్యుల మధ్య సమన్వయం లోపించినట్లు గ్రహించానని అన్నారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇటువంటి ఆరోపణలు రాకుండా సిబ్బందిని గాడిలో పెడతానని అన్నారు. ఆసుపత్రిలో మత్తు వైద్యుడు లేరని విలేకరులు ఆమె దృష్టికి తీసుకెళ్లగా త్వరలో నియమించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం విడివిడిగా వైద్యులు, సిబ్బందిని విచారణ జరిపారు.

పూర్వ విద్యార్థి, జవాన్ రాజేష్‌కి విద్యార్థులు నివాళులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి, వీర జవాన్ రాజేష్ ఇటీవల కాశ్మీరులో ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమరణం పొందడంతో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులు సంస్మరణ సభ ఏర్పాటు చేసి నివాళులర్పించారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి అమర్ రహే అమర్ రహే - రాజేష్ అమర్ రహే, జోహారు జోహారు - అమర వీరునకు జోహారు, భారత్ మాతాకు - జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం వీరభద్రరావు మాట్లాడుతూ, దేశభద్రతలో భాగంగా తన ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా, ఉగ్రవాదులతో పోరాడిన ధీరుడు రాజేష్ అని కొనియాడారు. మన పాఠశాల పూర్వవిద్యార్థి అతిచిన్న వయసులో దేశరక్షణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి భగవంతుడు ఆత్మస్థైర్యం చేకూర్చాలని కోరారు. ఈ కార్యమములో ఉపాధ్యాయులు తూభాస్కరరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, కృష్ణవేణి, మార్కండేయులు, రోజ పాల్గొన్నారు.